క్లుప్తంగా

ఇంజినీరింగ్ కళాశాలలో వర్చువల్ ల్యాబ్ సెంటర్

గుడివాడటౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఐటీ, సూరత్‌కల్ వారిచే వర్చువల్ ల్యాబ్ నోడల్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య, ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు దీనిని ప్రారంభించారు. నోడల్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించిన ఎన్ఐటీ, సూరత్‌కల్ వారికి కళాశాల యాజమాన్యం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ సెంటర్ కో–ఆర్డినేటర్ జి.వెంకటరత్నం, కళాశాల డైరక్టర్ బి.కల్యాణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యాయవాదుల బైక్ ర్యాలీ

కైకలూరు: ప్రతి పిటిషన్‌పై రూ.20 అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంప్ చెల్లించడం న్యాయవాదులకు ఆర్థిక భారమని, దీనిని వెంటనే రద్దు చేయాలని గురువారం కైకలూరులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యాన న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుంచి ఏలూరు రోడ్డు వరకు ర్యాలీ సాగింది. రూ.20 స్టాంప్‌డ్యూటీ చెల్లింపు నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పునరాలోచన చేయాలని, చనిపోయిన న్యాయవాది కుటుంబానికి రూ.10 లక్షల పరిహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి.లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండీ రజిమున్నీ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

పామర్రు: మండలంలోని ఉండ్రపూడి గ్రామానికి చెందిన ఆలుగోది జగన్నాథాచార్యులు(85) గురువారం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేగ్రామానికి చెందిన ఇటీవల మృతిచెందిన గంధం ఎలీషా(23) కుటుంబసభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కాకర్ల వెంకటేశ్వరరావు, గ్రామ కన్వీనర్ మురారి దామోదరరావు, తోట రాంబాబు, గంధం రమేష్ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే అత్యున్నత వైద్య సేవలు



భట్లపెనుమర్రులో వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



పడమటిపాలెంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్

భట్లపెనుమర్రు(మొవ్వ): ప్రజల చెంతకే అత్యున్నత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పరిశీలించారు. తొలుత శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మట్టా ఇందిర, ఎంపీపీ కొండేటి ఇందిర లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు రాజేశ్వరి, సీహెచ్ సోమరాజు, ఎ.నిహారిక, ఫణి శంకర్ మొత్తం 735 మందికి బీపీ, షుగర్, ఈసీజీలతో సహా పలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ఎంపీటీసీ కో ఆప్షన్ అప్పికట్ల ఇమానియల్ గ్రామ సచివాలయ కన్వీనర్ పెనుమచ్చ యేసురత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు అంగడాల నగేష్, అంగడాల శంకరరావు, కొండేటి చందు పర్యవేక్షించారు. పర్యటనలో భాగంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన భట్లపెనుమర్రు గ్రామ సర్పంచ్ మట్టా ఇందిర భర్త మట్టా సతీష్‌ను, అయ్యంకి పంచాయితీ పరిధిలోని కారకంపాడులో అనారోగ్యంతో మృతి చెందిన డి.వంశీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం

పమిడిముక్కల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఐనపూరు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. తొలుత శిబిరాన్ని సర్పంచ్ కొండా జయలక్ష్మి ప్రారంభించారు. వైద్యులు అఖిల, మమత, శ్రావణి రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విఠల్‌పాల్, సర్పంచ్ వీర్ల నాగరాజు, ఎంపీటీసీ వీర్ల ఆదిశేషు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం లక్ష్యం

కలిదిండి: పేదలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తెలిపారు. మండలంలోని పడమటిపాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు చిట్టూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్‌లు సాన మీనా సరస్వతి, మసిముక్కు మారుతీ ప్రసన్న, ద్రోణాదుల నాగలక్ష్మి, ఎంపీటీసీ ఇమ్మానేని లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

ముదినేపల్లి రూరల్: ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పెనుమల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కె.శ్రీనివాస్‌తో కలిసి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వీరమల్లు కొండలరావు, సొసైటీ అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, అల్లూరు, సంఘర్షణపురం సర్పంచ్‌లు శీలం రామకృష్ణ, సంకుల నాని, ముదినేపల్లి, గురజ, దేవపూడి పీహెచ్‌సీల సిబ్బంది పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో...

మండవల్లి: మండలంలోని తక్కెళ్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లను ఎమ్మెల్యే డీఎన్నార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్(రాము), వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, ముంగర మల్లికార్జునరావు, సర్పంచ్ చేబ్రోలు సుధారాణి, మెండా సురేష్, సైదు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ జల్లి శౌరి, పీఏసీఎస్ అధ్యక్షుడు మోషే, ఫిషర్ మాన్ సొసైటీ అధ్యక్షుడు చేబ్రోలు సామియేలు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ పద్మావతి



అలపాడులో వంటకాలను ఎమ్మెల్సీ జయమంగళకు రుచి చూపిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పరీక్షలు చేస్తున్న వైద్యులు, పర్యవేక్షిస్తున్న ఎంపీపీ గద్దె పుష్పరాణి, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్

కైకలూరు: ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెలిపారు. ఆలపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసే పలు వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య శిబిరాల్లో చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.మురళీకృష్ణ, వైద్యులు బి.శంకర్, అన్నపూర్ణ, అభిలాష్, లోకేశ్వర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రుక్సానా బేగం, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు

గుడివాడరూరల్: పేదలకు గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఎంపీపీ ప్రారంభించారు. శిబిరంలో 600 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సర్పంచ్ వెలగలేటి రమ్య, ఎంపీడీవో వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సూరపనేని కళ్యాణ్ పాల్గొన్నారు. గురువారం సాయంత్రం శిబిరాన్ని ఆర్డీఓ పి.పద్మావతి పరిశీలించారు. వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల తనిఖీ



మండవల్లి: మండలంలోని లోకుమూడి, లింగాల గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి షేక్ జరీనా గురువారం తనిఖీ చేశారు. నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాజశ్యామల అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ



తోట్లవల్లూరు: భద్రిరాజుపాలెంలో ఉన్న శ్రీరాజశ్యామల అమ్మవారికి భక్తులు వెండి కిరీటం బహూకరించారు. హైదరాబాద్‌కు చెందిన మలిరెడ్డి వీరరాఘవరెడ్డి, శివపార్వతి దంపతులు అమ్మవారి కోసం రూ.లక్ష విలువైన వెండి కిరీటాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి ఆలయ ధర్మకర్త కళ్లం సుధాకరరెడ్డికి గురువారం అందజేశారు. అనంతరం రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

జగన్ ప్రభుత్వంతోనే క్రైస్తవులకు మేలు

పామర్రు: జగన్ ప్రభుత్వంతోనే క్రైస్తవులకు మేలు జరుగుతుందని రానున్న కాలంలో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక విజన్‌లైఫ్ సెంటర్‌లో గురువారం పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాస్టర్లు టి.శాలెం రాజు, టి.సంగీతరావు,ఎ.ఆదాం,ఎం.చంటి బాబు,ఎస్.సాల్మన్,యేసురత్నం పాల్గొన్నారు.

ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- వైభవంగా కొనసాగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు
- ఐదవ రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానంలో లలితా త్రిపుర సుందరీ దేవిగా...




తటివర్రు రోడ్డులో లలితా బాల త్రిపుర సుందరీదేవిగా...



అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ధనలక్ష్మీ దేవిగా...



పెదపాలపర్రులో ధనలక్ష్మి దేవిగా...



కోరుకొల్లులో కరెన్సీ నోట్లతో అలంకరించిన ధనలక్ష్మి దేవి



పమిడిముక్కలలో శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకరణ



గోసెపాడులో లలితా త్రిపుర సుందరి మాత అలంకరణలో...



మండవల్లిలో విజయ దుర్గ ఆలయంలో అమ్మవారు



కైకలూరులో కాశీ అన్నపూర్ణాదేవిగా కన్యకా పరమేశ్వరి



ధనలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



మంగళ గౌరిగా అలంకరించిన పర్వతవర్ధనీ దేవి

గుడివాడరూరల్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఐదవ రోజు కూడా కొనసాగాయి. తటివర్రు రోడ్డులో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో అమ్మవారు శ్రీలలితా బాలత్రిపురసుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష అలంకరణలు చేసి వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకట రవికుమార్, ఈశ్వర్‌కుమార్, చంటి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. చిన ఎరుకపాడులో ఉన్న శ్రీఅష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీధనలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవస్థానం వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ ధనలక్ష్మి దేవిగా అమ్మవారు

గుడివాడ టౌన్: దేవీశరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి గురువారం భక్తుల దర్శనానికి ఉంచారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ ధనలక్ష్మి దేవిగా, శ్రీ శంకర మందిరంలో శ్రీమంగళగౌరీ దేవిగా, శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానంలో శ్రీ ధనలక్ష్మీ దేవిగా, నీలామహల్‌రోడ్‌లోని విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా, శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో (పెద్దశివాలయం) శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ గజలక్ష్మి దేవిగా, పిన్నమనేని నగర్ లోని శ్రీ నాగదుర్గాదేవి అమ్మవారి దేవస్థానంలో శ్రీ మహా చండీదేవిగా అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శనానికి ఉంచారు.

రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు

ముదినేపల్లి రూరల్: దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లు గురువారం పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సింగరాయపాలెం శ్రీ అమృతేశ్వరస్వామి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. పెదపాలపర్రులో అమ్మవారిని ధనలక్ష్మి దేవిగా కరెన్సీ నోట్లతో అలంకరించి పూజలు చేశారు. పెయ్యేరు కనకదుర్గ, గురజ, పెద కామనపూడి రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవార్లు పలు రూపాల్లో దర్శనమిచ్చారు.

ధనలక్ష్మిగా పార్వతీ దేవి

కలిదిండి: స్థానిక సోమేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ మాతకు ధనలక్ష్మి దేవిగా అలంకరణ చేసి వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు.

మండవల్లిలో...

మండవల్లి: మండవల్లిలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. లోకుమూడి దత్తాశ్రమంలో కోటి కుంకుమార్చనలో భాగంగా ఐదవ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్ర నామ పారాయణం చేశారు. అన్నప్రసాద దాతలు కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ, సూర్య ప్రభాకర్ రావు పాల్గొన్నారు. లింగాలలోని శివాలయంలో అమ్మవారు మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు. మండవల్లిలో శ్రీ విజయదుర్గ అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు.

ధాన్యలక్ష్మి దేవీ పాహిమాం..పాహిమాం

కైకలూరు: కైకలూరు శ్యామలాంబ తల్లి ధాన్యలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వీఎన్‌కే శేఖర్, చైర్మన్ గుర్రం రాంబాబు భక్తులకు సౌకర్యాలను పర్యవేక్షించారు. ఆటపాక పార్వతీ సమేత కనక లింగేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మీ దేవి అలంకరణలో ఆకట్టుకున్నారు. కైకలూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కాశీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెప్పర్ల మురళీకృష్ణ, కొప్పర్తి గోపాలకృష్ణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆటపాక, గోనెపాడు గ్రామాల్లో కనకదుర్గా మాత మహాచండీ మాత, లలితా త్రిపుర సుందరి మాత అలంకారాల్లో దర్శనమిచ్చారు. పెద్దింట్లమ్మ దేవస్థానంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు. నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, చామంతి పూజ, లలిత సహస్ర నామ పారాయణం, కుంకుమ పూజలను అర్చకులు పేటేటి పరమేశ్వర శర్మ నిర్వహించారు. కోళ్లపర్రుకు చెందిన కనుమూరి రంగరాజు, నాగపార్వతి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ఈఓ కేవీ గోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పామర్రులో...

పామర్రు: స్థానిక కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు సామూహిక కుంకుమ పూజలుచేశారు. ఆలయ కమిటీ సభ్యులు బొగ్గరపు జాలయ్య, బి.సాయిబాబు, బి.శ్రీనివాస్, బి.మణికంఠ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని బుచ్చమ్మ తల్లి ఆశ్రమంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలోని పర్వతవర్ధనీ దేవిని మంగళ గౌరిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అంకమ్మతల్లి ఆలయంలో లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. సోమేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు.

గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ

గుడ్లవల్లేరు: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పండితుల వేద మంత్రోచ్ఛరణ నడుమ అమ్మవారి సన్నిధిలో హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తలు పాల్గొన్నారు.



గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ

• సాదర స్వాగతం



కంకిపాడులో గురువారం రాత్రి మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) మేనకోడలు వివాహం జరిగింది. ఈ వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే నాని పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్ విజయవాడ

గ్రంథాలయంలో దసరా విజ్ఞాన శిబిరం

ముదినేపల్లి రూరల్: దసరా సెలవుల్లో విద్యార్థులు పుస్తక పఠనం అలవరచుకునేలా స్థానిక గ్రంథాలయాధికారి ఎం.శ్రీదేవి చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా గ్రంథాలయంలో గురువారం దసరా విజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులతో పుస్తక పఠనం చేయించడంతో పాటు నీతి కథలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వివరించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

నేడు వైఎస్సార్ సీపీ విస్తృత సమావేశం

పామర్రు: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం, పెనమలూరు, పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని), కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశానికి వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

25 మద్యం సీసాలు స్వాధీనం

కలిదిండి: మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని కలిదిండి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సీఐ బి.కృష్ణకుమార్ పర్యవేక్షణలో ఎస్ఐ ప్రియకుమార్ తన సిబ్బందితో మండలంలోని మట్టగుంట గ్రామ సమీపంలో మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న కటికితల జాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.4,410 విలువ గల 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.